ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

నెం.ఇ1/122(2)2018-**ZSTC/NLR**

జోనల్ సిబ్బంది శిక్షణా కళాశాల,

నెల్లూరు, తేది: 02.03.2018

## టెండరు ప్రకటన

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జోనల్ సిబ్బంది శిక్షణా కళాశాల, కాకుటూరు, నెల్లూరు జిల్లా నందు, ఈ క్రింద కనపరిచిన స్వీపింగ్, స్కావెంజింగ్ మరియు క్లీనింగ్ పనుల నిర్వహణకు గాను అనుభవజ్ఞులైన మరియు ఔత్సాహికుల నుండి నిర్దేశించిన టెండరు ఫారముల ద్వార సీల్డు టెండర్లు ఆహ్వానించబడుచున్నవి.

పనిచేయవలసిన ప్రదేశము - చేయవలసిన పని వివరములు 1) జోనల్ సిబ్బంది శిక్షణా కళాశాల మరియు సంబదిత హాస్టలు, స్నానపు గదులు మరియు లెట్రిన్ లను ఫినాయిలు మరియు యాసిడ్ తో శుభ్రపరుచుట 2) కళాశాల ఆవరణము మరియు హాస్టల్ పరిదిలోని గదులు, కార్యాలయము, తరగతి గదులు, వరండా, ఖాళి స్థలము - చిమ్ముట, తడి గుడ్డతో తుడుచుట మరియు శుభ్రముగ వుంచుట. 3) పై కళాశాల హాస్టల్ పరిదిలోని ఖాళి స్థలము (సుమారు 15 ఎకరములు) మొక్కలు నాటుట, రోజు నీరు పోయుట, చెట్లను పరిరక్షించుట, పశువులు రాకుండా చూచుట మొదలగు పనులు 4) పై కళాశాల హాస్టలు నందు కేర్ టేకర్ గా పని చేయుటకు ఇద్దరు కార్మికులను షిఫ్టు డ్యూటి ప్రకారము నియమించవలెను. మరియు హాస్టలు నందు నీరు మరియు ఇతర సౌకర్యములు కలుగ జేయుట. 5) ఆవరణలో జంగిల్ క్లీనింగ్ చేయుట.

కాంట్రాక్టు కాల పరిమితి: రెండు సంవత్సరములు. కాంట్రాక్టు కాలము సంతృప్తికరము గా వున్నఎడల అదనముగా ఒక సంవత్సర కాలము పొడిగించుటకు పరిశీలించబడును.

ధరావత్తు రుసుము **(EMD)** : రు.26,000-00 లు డి.డి రూపములో డిప్యూటి చీఫ్ అకౌంట్సు ఆఫీసరు, ఏ.పి.యస్.ఆర్.టి.సి, నెల్లూరు వారి పేరు మీద తీసి టెండరు ఫారమునకు జత చేయవలెను.

Minimum Contract Amount: Rs.43564/- ( with PFCode) Rs.43632/- ( without PF Code)

కార్మికుల సంఖ్య - 3 (un-skilled) 1 ( Safai Karmachari)

( పైన కనపరిచిన మొత్తము కన్నా తక్కువ తో టెండరు వేసిన ఎడల టెండరు తిరస్కరించ బడును)

1. టెండరు దరఖాస్తులు ప్రిన్సిపాల్ వారి కార్యాలయము, జోనల్ సిబ్బంది శిక్షణా కళాశాల, కాకుటూరు, నెల్లూరు జిల్లా తేది: 08.03.2018 నుండి 15.03.2018 వరకు కార్యాలయము పని వేళలలో టెండరు దరఖాస్తు ఒక్కింటికి రూ.295/- చెల్లించి పొందవచ్చును.
2. సీలు వేయబడిన టెండరు ఫారములు తేది: 16.03.2018 మధ్యాహ్నము 02.00 గంటలలోగా ప్రిన్సిపాల్ వారి కార్యాలయము, జోనల్ సిబ్బంది శిక్షణా కళాశాల, కాకుటూరు, నెల్లూరు జిల్లా నందు ఏర్పాటు చేయబడిన టెండరు బాక్సు నందు వేయవలెను.
3. సదరు సీలు వేయబడిన టెండర్లు అదే రోజు అనగా తేది: 16.03.2018 మధ్యాహ్నము 03.00 గంటలకు తెరవబడును.
4. సీలు చేసిన టెండరు ఫారము మీద ఏ కాంట్రాక్టు కొరకు టెండరు వేయబడుచున్నది తప్పక వ్రాయ వలెను.
5. టెండరు కు సంబంధించిన షరతులు మరియు నిబంధనలు టెండరు ఫారము తో జతపరచి ఇవ్వబడును.
6. లేబర్ లైసెన్స్, పి.ఎఫ్ కోడ్ మరియు ఇ.యస్.ఐ కోడ్ ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
7. టెండరు దారులందరూ ఒకే రేటు వేసినచో, లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయబడును.

ఇంకనూ ఏదైనా సమాచారము / వివరణ కావలసిన వారు ప్రిన్సిపాల్ వారి కార్యాలయము, జోనల్ సిబ్బంది శిక్షణా కళాశాల, కాకుటూరు, నెల్లూరు జిల్లా నందు సంప్రదించవచ్చును.

Ph:7382882972, 7382885400

ఇట్లు

ప్రిన్సిపాల్

జోనల్ సిబ్బంది శిక్షణా కళాశాల,

కాకుటూరు, నెల్లూరు జిల్లా